క్లుప్తంగా

ఉద్యమ తెగువకు 'తన్నీరు' కితాబు



జనగామ : జిల్లా కేంద్రంలో తలపెట్టిన బీఆర్ఎస్ సన్నాహక సభకు హాజరైన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును జనగామ మహిళా ఉద్యమనేత, మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ బాల్దె విజయసిద్ధిలింగం మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో మహిళగా చూపిన తెగువను గుర్తు చేస్తూ మంత్రి పలకరించారు.

పార్టీ గద్దెలకు తెలుపు రంగు



బచ్చన్నపేట: శాసన సభ ఎన్నికల కోడ్ వచ్చినందున గ్రామాల్లో ఎన్నికల అధికారి రఘురామకృష్ణ సూచనల మేరకు ఫ్లెక్సీలను బుధవారం తొలగించారు. అన్ని గ్రామాల్లో జీపీ సిబ్బంది వివిధ పార్టీల బ్యానర్లతో పాటు వాల్‌రైటింగ్‌లను తొలగించారు. అలాగే పార్టీ గద్దెల రంగులు కనిపించకుండా తెలుపురంగు వేశారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



జనగామ రూరల్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఓటరు వినియోగించుకోవల్సిన బాధ్యత ఉంటుందని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కుపై గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం కళాశాల కమిటీని ఎన్నుకున్నారు.

బైండోవర్

లింగాలఘణపురం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 మంది బెల్ట్‌షాపు నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. అదేవిధంగా మరో నలుగురిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇక నుంచి వీరు బెల్ట్‌షాపులు నిర్వహించవద్దని ఆదేశించారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఉత్తములకు సన్మానం

చిల్పూరు: బెస్ట్ టీచర్ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను బుధవారం మండలంలోని మల్కాపూర్, వంగాలపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు ఆయా గ్రామాల పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. మల్కాపూర్‌లో అంద్రు శ్రీదేవి, వంగాలపల్లిలో జాన్ సుందర్‌లను సన్మానించారు. సర్పంచ్‌లు కొంగరి రవి, అరూరి ప్రణీతప్రదీప్, ఉప సర్పంచ్ వంశి, నాయకులు భూక్య సుధాకర్, చిట్యాల దయాకర్, క్రాంతి, అరూరి రవిచందర్, సుధాకర్, సదానందం పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..



జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేస్తున్న చాడ గణేష్‌రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను బుధవారం సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్, ప్రతాప్, ప్రకాష్, వంశీకృష్ణ, ప్రకాశ్, ప్రేమ్‌చంద్, సుదర్శన్, అనిల్, శ్రీలత, సుస్మిత, రజిత పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం

తొర్రూరు : క్రీడలతో ఆరోగ్యం సాధ్యమని విద్యుత్‌శాఖ డీఈ మధుసూదన్ అన్నారు. తొర్రూరు ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నీ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఈ మాట్లాడుతూ.. జీవితంలో ఆటలు భాగమని, వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గౌడిశాల నగేష్, ప్రతినిధులు శంకర్, ఫణీంద్ర, రాయిపల్లి యాకయ్య, ఊడుగుల మధుకర్, చెడుపాక ఐలయ్య, గండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పోలీసులకు సహకరించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: బస్టాండ్‌లో తనిఖీలు చేస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు



రఘునాథపల్లి: కోమళ్ల టోల్‌ప్లాజా వద్ద..

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సీపీ ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. కోడ్ నేపథ్యంలో ఏసీపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో బుధవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. బస్టాండ్‌లో ప్రయాణికుల వద్ద ఉన్న లగేజీ బ్యాగులను చెక్ చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో సైతం ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎవరైనా తప్పనిసరి పరిస్థితుల్లో డబ్బులు తీసుకెళ్తే వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలు ఉండాలన్నారు. రూ.50వేల లోపు తీసుకెళ్తే ఎలాంటి అభ్యంతరం లేదని, రూ.50 వేల నుంచి రూ.10 లక్షల లోపు నగదు పట్టుబడితే సీజ్‌కమిటీ పూర్తి ఆధారాలు పరిశీలించి కరెక్టుగా ఉంటే తిరిగి అప్పగిస్తారని, రూ.10లక్షలకు పైగా ఉంటే ఆధారాలతో పాటు ఐటీ డిపార్ట్‌మెంట్ వారికి సమాచారం ఇస్తారని ఆయన తెలిపారు.

రఘునాథపల్లి మండలంలో..

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల టోల్ ప్లాజా వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు నేతృత్వంలో వాహనాల తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సులను సైతం ఆపి ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేపట్టారు. జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రఘునాథపల్లి, లింగాలఘణపురం ఎస్సైలు చాగర్ల రఘుపతి, ప్రవీణ్ ఉన్నారు.

రైతులకు రుణమాఫీ చేసిన ఘనత వైఎస్సార్‌దే



రైతులతో మాట్లాడుతున్న ఇందిర

చిల్పూరు: అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంగా దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి బాధ్యతలు చేపట్టగానే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ చేశారని, ఇప్పటి సీఎం కేసీఆర్ రుణమాఫీ అంటూనే కొర్రీలు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు ఎదుట బుధవారం రుణమాఫీ కోసం రైతులు ధర్నా చేస్తుండగా ఆమె వచ్చి రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం రైతులను మోసం చేసేందుకే కేసీఆర్ ఆడుతున్న నాటకాలని ప్రజలు, రైతులు గమనించాలని అన్నారు. నాయకులు సుభాష్‌చందర్‌రెడ్డి, సురేష్, లక్ష్మయ్య, గట్టయ్య, బాలరాజు, యాదగిరి, నారాయణరెడ్డి, శోభ, యాదవరెడ్డి ఉన్నారు.

రేపు విద్యుత్ లోక్ అదాలత్

రఘునాథపల్లి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13వ తేదీన రఘునాథపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ లోకల్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీజీఆర్ఎఫ్ వరంగల్ చైర్‌పర్సన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మీటర్ సంబంధించి బిల్లులు ఎక్కువ వచ్చినా, రీడింగ్‌లో సాంకేతిక, ఇతర సమస్యలు ఉన్నా విద్యుత్ అదాలత్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేపట్టనున్న ముఖాముఖి కార్యక్రమానికి రఘునాథపల్లి, నర్మెట, తరిగొప్పుల మండలాల్లో విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులు పాల్గొనాలని ఆయన కోరారు.

బెల్ట్‌షాపులను నియంత్రించాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జనగామ రూరల్: జిల్లా వ్యాప్తంగా వెలసిన బెల్ట్ షాపులను నియంత్రించి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు నియంత్రించాలని కలెక్టరేట్ ఏఓ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపుల నియంత్రణలో ఎక్సైజ్‌శాఖ పట్టించుకోవడం లేదని తెలిపారు. వాటిని నియంత్రించి రానున్న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు గోపి, ఉపేందర్, ప్రకాష్, విజేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మోసపూరిత విధానాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న పృథ్వీరెడ్డి

దేవరుప్పుల: తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని ఉస్మానియా జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు, కాంగ్రెస్ యువజన నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ధరావత్‌తండాలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ యూత్ అధ్యక్షుడిగా బానోత్ కిరణ్, ఉపాధ్యక్షుడిగా ఆంగోత్ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ సాయి, కార్యదర్శిగా. ధరావత్ నరసింహులు, కోశాధికారిగా ధరావత్ సురేష్, కార్యవర్గ సభ్యులుగా నునావత్ నవీను , బానోతు శివ శంకర్, ఆంగోత్ యాకోబు,భూక్యా శ్రీకాంత్, కునశోత్ కై ల, ధరావత్ శ్రీకాంత్, బానోత్ అశోక్బా, కునుసోతు నవీన్ ఎన్నికయ్యారు,గణేష్, నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'పల్లా'కు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం



పల్లాకు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

బచ్చన్నపేట: జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మండల బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి దేవస్థానంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి చేర్యాల, ముస్త్యాల పట్టణాల మీదుగా బచ్చన్నపేట మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్‌లోకి భారీ కాన్వాయ్‌తో ప్రవేశించారు. ఈ సందర్భంగా మహిళలు పల్లాకు బొట్టుపెట్టి స్వాగతం పలికారు. అక్కడ హనుమాన్ దేవాయలంలో ప్రత్యేక పూజ చేసి అక్కడి నుంచి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఒగ్గు డోలు విన్యాసాలు, మహిళలు కోలాటాలతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలో అంబేడ్కర్, తెలంగాణ తల్లి,ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు విగ్రహాలకు, అమరు వీరుల స్తూపానికి పల్లా పూలమాలలను వేసి నివాళులర్పించారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు స్వామి, సతీష్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

జఫర్‌గఢ్: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మరో సారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తిమ్మంపేటలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ మంద మల్లయ్య, పార్టీ గ్రామ నాయకులు అబ్బరబోయిన నాగరాజు, మంద రాజయ్య, తాళ్లపల్లి యాదగిరిస్వామి, జోగు స్వామి పాల్గొన్నారు.

'మనువాద, కుటుంబపాలన పాలకులను ఓడించాలి'

దేవరుప్పుల: మనువాద కాషాయ కార్పొరేట్ పాసిస్టు పాలన కొనసాగిస్తున్న బీజేపీని, హామీలను విస్మరించి కుటుంబ పాలన కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) రెవల్యూషనరీ ఇన్‌షెటివ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 20 అసెంబ్లీ స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్టు పేర్కొన్నారు. ఉప్పల్, ఎల్.బి.నగర్, వరంగల్-వెస్ట్, వరంగల్-ఈస్ట్, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి, స్టేషన్‌ఘణపూర్, హుజురాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, మంథని, పాలకుర్తితోపాటు మరో మూడు నియోజక వర్గాల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. మిగితా చోట్ల విప్లవ ప్రజాతంత్ర శక్తులను, స్వతంత్ర అభ్యర్థులను బలపరుస్తున్నట్టు తెలిపారు.

సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ సరసన స్టేషన్‌ఘన్‌పూర్



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

రఘునాథపల్లి: 'నన్ను గెలిపిస్తే తలవంపులు తేకుండా, నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచేలా పని చేస్తా'నని ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ సరసన నిలబెడతానని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని భాంజీపేట, శ్రీమన్నారాయణపురం, ఎల్లారెడ్డిగూడెం, నిడిగొండ, గోవర్దనగిరి, పడమటిగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు వచ్చిన శ్రీహరికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఆయా గ్రామాల్లో కడియం మాట్లాడుతూ తనకు వ్యక్తిగత ఎజెండా లేదని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యమన్నారు. వంద శాతం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మురుగు కాలువలో వేసినట్టే అన్నారు. భాంజీపేట వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. సమావేశాల్లో జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, మండల అధ్యక్షుడు వారాల రమేష్, గొరిగె రవి, మల్కపురం లక్ష్మయ్య, నామాల బుచ్చయ్య, గైని శ్రీనివాస్, మధు, శ్రీనివాస్, బర్మ సత్తయ్య, వెంకట్‌రెడ్డి, ఐలయ్య, తిరుమల్‌రెడ్డి, శంకరి శ్రీనివాస్, ఆంజనేయులు, చెంచు రమేష్, హుస్సెన్, లోనె శ్రవణ్, రాజు, గట్టయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన బీజేపీ యువకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు శ్రీహరి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదె చంద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ దుంపల పద్మారెడ్డి, మాచర్ల కుమారస్వామి, మంతెన ధర్మారెడ్డి పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

బచ్చన్నపేట: వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వడగళ్ల వర్షానికి నష్టపోయిన వారికి ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామని ఇంత వరకు అందించలేకపోయిందన్నారు. నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, కోడూరి మహాత్మాచారి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, చిక్కుడు మల్లేశం, దాచేపల్లి రాజయ్య, అయిలయ్య యాకూబ్, రవి తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలకు పూజలు



మేడారం వెళ్తున్న నాయకులు

తరిగొప్పుల: తెలంగాణ రాష్ట్రానికి గిరిజన విశ్వ విద్యాలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యాన నాయకులు బుధవారం మేడారం వెళ్లి వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క,సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంకోటి నాయక్, పట్బోజు రాంబ్రహ్మాచారి, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, ధరావత్ భిక్షపతి, తలకొక్కుల శ్రీనివాస్, రాజు, అల్పతి నాయక్, కావటి రాజు, లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



జఫర్‌గఢ్: ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

జఫర్‌గఢ్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా నాయకుడు అన్నెబోయిన భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్ తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా కిసాన్ సెల్ కోఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, నాయకులు శిరబోయిన సంధ్య శ్రీనివాస్, గంగాదరి యాదగిరి, కొడారి సాంబరాజు, రడపాక డానియల్, కలకోట అనిల్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం ..

రఘునాథపల్లి: కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గోవర్ధనగిరి, కోమళ్ల, మండలగూడెం, లక్ష్మీతండాలో ఆరు సంక్షేమ గ్యారంటీ స్కీములపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లొకుంట్ల ప్రవీణ్, జిల్లా నాయకులు విజయమేరి, నీలం యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

బచ్చన్నపేట: గ్రామస్తులు ఇంటి, నల్లా పన్నులను స్వచ్ఛందంగా సకాలంలో చెల్లించాలని మన్‌సాన్‌పల్లి సర్పంచ్ పంజాల తారశ్రీధర్‌గౌడ్ అన్నారు. బుధవారం గ్రామంలో ఇంటింటా తిరిగి పన్నులను చెల్లించాలని గ్రామస్తులను కోరారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

దేవరుప్పుల: నిజాం సర్కారుకు తీసిపోకుండా కొనసాగిస్తున్న కేసీఆర్ నియంతృత్వ పరిపాలనను అంతమొందించేందుకు చైతన్యవంతులైన పాలకుర్తి ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు పంపిస్తే పక్కదారి పట్టించి తమవిగా బీఆర్ఎస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి కేంద్రం నిధులతో జరిగిన పనుల వివరాలను గడపడపకూ తీసుకెళ్లి బీఆర్ఎస్ మోసపూరిత విధానాలను ఎండగడతామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ గుంటి అజయ్, రామగిరి గణేష్, నాగపూరి రమేష్, గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, బస్వ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజవకర్గంలో బీఆర్ఎస్ పాలనలో అవినీతి అధికమైందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ఆయుధంతో అవినీతిని అంతం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె పృథ్వీ కోరారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో స్థానికుడు, యువకుడినైన తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీ నాయకులు ఎండీ.రజాక్, పులిగిళ్ల సైదులు, మునిగాల పవన్, గాదె వినయ్, పోలె ప్రశాంత్, శెట్టె రాజేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

'పట్టభద్రులకు పల్లా ఏం చేశారు'



మాట్లాడుతున్న బీరప్ప

బచ్చన్నపేట: పట్టభద్రులతో గెలిచిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారికి ఏం చేశాడని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్సీగా గెలిచి జనగామ ప్రజలకు ఏంఅభివృద్ధి చేశారో చూపించాలని అన్నారు. పట్టభద్రులకు ఏ విధమైన ఉద్యోగ అవకాశాలు కల్పించక పోగా నిరుద్యోగ భృతి ఆశ చూపి అందరిని నిరుత్సాహ పరిచారని అన్నారు. ఈ ఎన్నికల్లో పల్లాకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. నాయకులు దొంతుల చెంద్రమౌళి, బంగారు మహేష్, గద్ద రాజు, రాంబాబు, చెంద్రమౌళి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన 2003–04 బ్యాచ్ పదో తరగతి చదివిన విద్యార్థి ఇల్లందుల దయాకర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, తోటి మిత్రులు రూ. 14 వేల ఆర్థిక సాయం దయాకర్‌కు అందజేశారు. ఊరడి శ్రీనివాస్, తాళ్లపల్లి క్రాంతి కుమార్, మహేందర్, రంజిత్, మచ్చరాజు, రాజు, రాజశేఖర్, అంజిబాబు, నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



వెంగళ్‌రావుకు కండువా కప్పుతున్న సీతక్క

పాలకుర్తి టౌన్: బీజేపీ నాయకుడు, మండలంలోని విస్నూరు గ్రామానికి చెందని సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్‌రావు, బమ్మెరకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, బమ్మెర దేవస్థానం మాజీ చైర్మన్ పెందోట వెంకటచారి బుధవారం హైదరాబాద్‌లోని ఝాన్సీరెడ్డి నివాసంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్‌పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల రాపాక సత్యనారాయణ, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంగల్‌రావు

కొడకండ్ల: బీజేపీ ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నెమురుగొమ్ముల వెంగళ్‌రావు బుధవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో వెంగల్‌రావు పార్టీలో చేరగా ఏఐసీసీ కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, మైనార్టీ సెల్ నాయకుడు అబ్దుల్లా, మహేందర్, సోమ నర్సయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.